29

# పాపము యొక్క స్వనాశన స్వభావం

## (9:1-11)

"పాపమునకు వచ్చు జీతము మరణము" అని పూర్వం పౌలు ప్రకటించాడు (రోమా 6:23ఎ). నేడు, ఎలాగైనా, "పాపము" అనేది అనేకమందికి అల్పంగా తోస్తుంది. *పాపమునకు ఏమి సంభవించినా?*[1] అనే పుస్తకంలో, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మనోరోగ వైద్యుడు Karl Menninger గత అయిదు దశాబ్దాలకు ముందు ఘోరమైన పాపాలుగా జనులు భావించినవి "నేరాలు" లేక "వ్యాధులు," తక్కువ ఘోరమైనవి "దుర్గుణాలు" కాగా, నేడు వాటిని "నైతిక అంగీకారం కాని ప్రవర్తనలు," "సమాజ వ్యతిరేక తత్వాలు," "పొరపాట్లు," "సర్దుకోలేని అసమర్థత," లేక "వేరైన జీవిత విధానం," "పాపము కానిది మరి ఏదైనా" అని గమనించాడు!

పాపము అనే భావన యిష్టం కాని స్థితిలోనికి పడిపోయినట్టయితే, పాపపు ప్రవర్తన సంతోషం లేని ఫలితాలను తెస్తుందనే ఐడియాను లోకం నిరాకరించింది! నరుడు అంగీకరించినా అంగీకరించకపోయినా, పాపి తన జీవితానికి – మరణమనే కఠినమైన బత్తెమును పొందుతుందని దేవుడు యింకను ప్రకటిస్తునే ఉన్నాడు (రోమా 6:23). ప్రకటన 9లో కంటె ఈ సత్యం అంత తేటగా మరెక్కడను ప్రకటింపబడలేదు.

ప్రస్తుతం మనం ప్రకటన 8నుండి 11వరకు ఏడు బూరల పఠనంలో ఉన్నాం. మన గత పాఠంలో, మొదటి నాల్గు బూరలను కవర్ చేశాం. ప్రకృతి ప్రపంచం మీద పాపము యొక్క ప్రభావాన్ని నొక్కి పలికాం. ఈ పాఠంలో, పాపిపైననే పాపపు ప్రభావం ఎలాగుంటుందో గుర్తించుతూ, అయిదవ బూరను చదువుతాం (9:1–11).

"పాపము ఎలా గాయపరచుతుంది" అనే ప్రసంగంలో, పాపము భౌతికంగా గాయం చేస్తుంది, పాపము మానసికంగా గాయపరచుతుంది, పాపము మనస్సాక్షిని బాధిస్తుంది, పాపము ఆత్మ సంబంధంగా హాని చేస్తుంది అని Jimmy Allen సూచించాడు.[2] ఇతరులు దానిని ఈ విధంగా చెప్పారు: పాపము బాహ్యంగాను, అంతరంగంలోను, నిత్యత్వంలోను హాని చేస్తుంది. పాపము యొక్క ఈ ఫలితాలన్నీ – మన లేఖనంలో కన్పిస్తాయి లేక వ్యక్తపరచబడతాయి.

## పాఠం (9:4-6, 10)

పుస్తకమంతటిలో ప్రకటన 9:1-11 "అత్యంత మర్మమైయున్నదియు, భయానక మైనదియునైన దృశ్యాలని పిలువబడ్డాయి."[3] "అపోకలిప్సే అంతటిలో మిడతలు బహు వింతైనవిగా"[4] వర్ణించబడ్డాయి.

బహు విచిత్రమైన వివరాలతో పేజీలు నింపవచ్చు: లేఖనంలో రిప్రెజెంట్ చేయబడ్డ పడిపోయిన నక్షత్రమెవరు? అగాధమేది? ఈ అబద్దోను/అపొల్లుయోను ఎవరు? ఈలాటి ప్రశ్నలతో మనం పెనుగులాడుతాం, కాని అత్యంత ప్రాముఖ్యమైనది ఈ దృశ్యం యొక్క ప్రభావం మొత్తమేమి అనేది మనం నొక్కి పలకవలసి ఉంటుంది. Jim McGuiggan చెప్పినట్టు, పటాలను చూడవలసియున్నప్పుడు మనం కుంచి గీతలను తరచుగా చూస్తాం.[5]

మన స్టడీ ప్రారంభిస్తుండగా, మొదటి చిత్రాన్ని మొత్తంగా మనస్సులోనికి తెచ్చుకో. (పేజీ 44 చూడు.) అలా చేస్తుండగా, 9:1-11 చదువు, మరల చదువు, ఈ కీలకపు ఆలోచనలకొరకు చూడు: భయంకరమైన జంతువులు భూగర్భంలోనుండి వస్తున్నాయి; వాటి ఉద్దేశం మనుష్యులను బాధించడం (4-6, 10 వచనాలు). దేవుని నమ్మకమైన ప్రజలకు అవి హాని చేయవు - అవిశ్వాసులకు మాత్రమే (4 వ.). ఇది చివరి తీర్పు కాదు: ఇవి బాధించేది పరిమితి కాలంవరకు (5, 10 వచనాలు). పటం అక్షరార్థమైనది కాదు: అక్షరార్థమైన మిడతలు వృక్షజాలానికి హాని కలిగిస్తాయి; కాని ఈ భయానకమైన జీవులు అలా చేయవు (4 వ.).

ఈ లేఖన భాగం యొక్క ప్రధానమైన సందేశం ఏది? మహమ్మదీయుల దండయాత్ర అనే చారిత్రక సంభవాలను గాని,[6] నరముల వాయువుతో కూడిన కోబ్రా హెలికాప్టర్ల దాడిని గాని అది సూచించదు.[7] మొదటిగా, ఆలాటి వ్యాఖ్యానాలు మొదటి శతాబ్దానికి సంబంధం లేనివై ఉంటాయి. రెండవదిగా, అటు మహమ్మదీయుల సైన్యంగాని, యిటు కోబ్రా హెలికాప్టర్లు గాని మనుష్యులను చంపుతాయి - కాని ఈ మిడతలు అలా చేయవు.

ఏదో ఒక రూపంలో, మిడతలు పాపము యొక్క బాధించు స్వభావాన్ని చిత్రిస్తాయని ఎక్కువ మంది రచయితలు అంగీకరిస్తారు:

> ... మానవ ఆత్మలకు బాధ కలిగించే నైతిక ఆత్మ సంబంధమైన కుళ్లిన స్థితి యొక్క తేటైన చిత్రం మన ముందు ఉంచబడింది. ...
>
> పాపము దేవుని నియమానికి అవిధేయతయై ఉంది. మోసము మరియు మానసిక లేక ఆత్మ సంబంధమైన బాధ దాన్ని వెంబడిస్తుంది ... .[8]

> మానవ ఆత్మకు మరియు మానవ వ్యక్తిత్వానికి చెడుగు తెచ్చే (వేదనను) బాధను అది [చిత్రిస్తుంది] ... . మనుష్యులు తమ యిచ్ఛలను, వారి దురాశలను, మహిమ కొరకైన వారి వాంఛను మానక వెంటాడుతూ, దేవుని ఆయన మార్గాన్ని వదలివేసినప్పుడు [విడిచిపెట్టినప్పుడు] వారు ఈ బాధలను అనుభవించారు ... .[9]

> దేవునికి విరోధంగా తిరుగుబాటు చేయువారి జీవితాల్లో, నాశనకరమైన పాపపు బాధ యొక్క వాస్తవానికి అది దర్శనమైయుంది.[10]

తమ్మును హింసించుచున్న రోమా అధికారులకు యోహాను నాటి పాఠకులు వర్తింపజేసియుండేవారు – మరియు ప్రకటన 9:1–11 వ్రాసేటప్పుడు పరిశుద్ధాత్మ యొక్క పాపుల జాబితాలో రోమా సామ్రాజ్యంలోని అవిశ్వాసులు ఉంటారని నేను రూఢిగా నమ్ముతున్నా. “రోమా సామ్రాజ్యము యొక్క నరక సంబంధమైన మురిగిపోయిన స్థితికిని, అంతర్గత క్షీణతకును అది గురుతైయున్నది” అని సమ్మర్స్ అన్నాడు.[11]

దీని వర్తింపు కేవలం యోహాను కాలానికే పరిమితి చేయనవసరం లేదు. అది మొదటి శతాబ్దంలోనే గాని లేక ఇరవైయొకటవ శతాబ్దంలోనే గాని పాపమునందు స్వనాశనం అమర్చబడియుంది. “దాని అసలైన స్వభావాన్ని బట్టి, పాపము దాని సొంత బాధాకరమైన శిక్షను మోసికొనిపోతుంది” అని Owen Crouch గుర్తించాడు.[12] “చెడుగుకు చెడుగు స్వనాశనంగా ఉండేలా దేవుడు అనుమతిస్తాడు. ... తన స్వభావాన్ని బట్టి చెడుగు స్వనాశనమైనది” అని G. B. Caird వ్రాశాడు.[13]

పై లేఖనాన్ని గురుతు వెంట గురుతును చర్చించేటప్పుడు, ఈ సంగతులను మనస్సునందుంచుకో. కుంచి గురుతులను మనం పరికించుచుండగా, పటం యొక్క దృష్టిని కోల్పోవద్దు.

## మిడతలు (9:1-11)

### అంధకారము విడిపించబడింది (1–3ఎ వచనాలు)

“అయిదవ దూత బూర ఊదినప్పుడు ఆకాశమునుండి భూమిమీద రాలిన యొక నక్షత్రమును చూచితిని” (1ఎ వ.). గత అధ్యాయంలో, ఆకాశమునుండి పడిన నక్షత్రము (8:10) మల్చబడిన ముద్ద అయ్యుండవచ్చు గాని, 9:1లోని నక్షత్రం విదితంగా ఒక వ్యక్తియైయున్నాడు. ఎందుకంటె 1బి వచనం – “అగాధముయొక్క తాళపుచెవి అతనికి ఇయ్యబడెను” అని ఉంది. ప్రకటనలోని మొదటి దర్శనంలో, తన కుడిచేతనున్న “ఏడు నక్షత్రములు ఏడు సంఘములకు దూతలు” అని ప్రభువు యోహానుకు తెలిపారు (1:20). 9వ అధ్యాయంలో ఉన్న నక్షత్రం కూడ దూతయని మనం తలంచవచ్చు.

ఇందులో నక్షత్రం/దూత 11వ వచనంలో ఉన్న పాతాళపు దూత ఒక్కటేనా?[14] కావచ్చు; కాకపోవచ్చు. నక్షత్రం/దూత 1వ వచనంలో ఉన్న దానికిని, ప్రకటన గ్రంథంలో ప్రత్యేకమైన “పనులు అప్పగింపబడిన” దూతలకును వ్యక్తిగతంగా నేను ఏ వ్యత్యాసమును చూడను. దూతకు తాళపుచెవి “ఇచ్చినందున” అతడు తప్పక దుష్టత్వపు ఏజెంటైయుండి ఉంటాడని కొందరి అభిప్రాయం, కాని 8వ అధ్యాయంలో బలిపీఠము వద్ద ధూపద్రవ్య “మియ్యబడిన దూత” కన్పిస్తాడు (3 వ.). ఆ దూత దేవుని సేవకుడైయున్నట్టు వ్యాఖ్యాన కర్తలందరు అంగీకరిస్తారు.

“అయితే అతడు పడిపోయిన దూతయై ఉండాలి,” ఎవరైనా ఆక్షేపణ చేయవచ్చు, “గనుక వాడు సాతాను లేదా వాని దూతలలో ఒకడై ఉండాలి.”[15] అయినా, వీడు “పడిపోయిన దూతయని” లేఖన భాగం చెప్పలేదు. నక్షత్రం రాలిన అలంకారమది.

నక్షత్రాలు భూమిని చేరుకొనడానికి ప్రకటన చిత్రించిన విధానమది (6:13; 8:10). ప్రకటన 9:1, మనం చదివినప్పుడు, "ఆకాశమునుండి దొర్లింపబడి మండుతున్నట్టుగా ఆలోచించవచ్చు. ప్రకాశమానమైనది వాడబడినప్పుడు, దూత అనే జీవి భూమిమీద నిలిచియున్నట్టు కన్పించింది."

"అగాధము యొక్క తాళపు చెవి అతనికి ఇయ్యబడెను" (1బి వ.). అది ఎంత రంగు గల ప్రయోగమైయుంది: "అగాధము!"[16] తక్కిన లేఖనమంతటికి సరిపోయే పరవాసపు పరిస్థితి మాటల్లో గోచరిస్తుంది. "అగాధము" అనే పదం ఆది భాషలో లేదనేది నాకు బాధ కలిగిస్తుంది గ్రీకులో అక్షరార్థంగా "the shaft of the abyss" అని ఉంది. ఈ అలంకార రూపంలో భూమి క్రింద గుహ ఉన్నట్టు దాని ఉపరితలం కొలిమిలా ఉన్నట్టుంది అది "అగాధము" అని పిలువబడింది. కొలిమి పై భాగము మూతవేయబడి తాళంతో బిగింపబడింది. నక్షత్రం/దూత ఆ అగాధంలోని నివాసులను విడుదల చేయునట్లు తాళపుచెవి యివ్వబడింది.

*Abusso* అనే గ్రీకు పదానికి "abyss" అనేది ట్రాన్స్ లిటరేషన్ అయ్యింది. ("U" అనేది "y" వ్రాయవచ్చు.) "Abyss" అనే పదం (సెప్టూజెంట్) అనే పాత నిబంధన గ్రీకులో ప్రధానంగా ఉపయోగింపబడింది (యెషయా 51:10; ఆదికాండము 49:25 చూడు).[17] క్రొత్త నిబంధనలో, అదృశ్య లోకాన్ని గూర్చి మాట్లాడడానికి పౌలు, "abyss" అనే మాటను వాడాడు (రోమా 10:7[18]). లూకా 8:31లో "abyss" తీర్పువరకు వేచియుండి బంధింపబడియున్న దురాత్మలుండే అదృశ్య లోకంలో ప్రత్యేకింపబడిన భాగాన్ని సూచిస్తుంది (లూకా 16:22, 23; 2 పేతురు 2:4 చూడు). ప్రకటనలో "abyss" అనేది తరువాత భావంతో ఉపయోగింపబడినట్టుంది: సముద్ర మృగము (13:1) "అగాధములోనుండి వచ్చు క్రూర మృగముగా" గుర్తించబడింది (11:7; 17:8 చూడు). వెయ్యి సంవత్సరములవరకు బంధింపబడియున్న ఎర్రని మహా ఘట సర్పము మనం చూచినప్పుడు, అది అగాధములో ఉంటుంది (20:1-3).

అగాధము అనేది "అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచిన నిత్యాగ్ని కాదని" నన్ను గట్టిగా నొక్కి చెప్పనివ్వండి (మత్తయి 25:41). అది "అగ్ని గంధకములతో మండు గుండము" కాదు (ప్రకటన 20:10; 20:14, 15; 21:8 చూడు). అది దుష్టుల యొక్క నిత్య నివాసం కాదు.

ప్రకటన గ్రంథంలో పాతాళాన్ని సూచించే రెఫరెన్సులు – *భూమి యొక్క లోపలి భాగంలో* ఎక్కడో అవిధేయులైనవారి ఆత్మలు అక్షరార్థంగా బంధింపబడలేదని అదృశ్య లోకంనుండి దయ్యములు వచ్చి పోవడానికి అవకాశం లేదని కూడ నేను గట్టిగా నొక్కి పలకాలి. ఇది *సింబాలిజం.* పాపము యొక్క భయంకరమైన ప్రభావం ఎంతవరకు వెళ్లుతుందో అది యిందులో కన్పిస్తుంది. పాతాళ సంబంధమైన, భయంకరమైన జీవులు మూగిన సమూహపు దృశ్యాన్ని చూడ ఆత్మ మనలను సవాలు చేస్తున్నాడు – అటు తరువాత ఆ జీవులు భూమిమీదికి విడిపించడాన్ని సూచించాడు.

మన లేఖన భాగానికి తిరిగి వచ్చి, "అతడు అగాధము తెరవగా పెద్ద కొలిమిలోనుండి లేచు పొగవంటి పొగ ఆ అగాధములోనుండి లేచెను; ఆ అగాధములోని పొగచేత

సూర్యునిని వాయుమండలమున చీకటి కమ్మెను" అని చదువుతాం (2 వ.).

ఏడు పాత్రలను ముందుగా చూస్తూ, అయిదవ పాత్ర పోయబడగా, మృగము యొక్క రాజ్యము "చీకటి కమ్మెను" (16:10). అయిదవ బూరకును, అయిదవ పాత్రకును మధ్య గల సంబంధము – కేవలం చీకటి, ఆ చీకటి భయాందోళనను సూచిస్తుంది. పాపముచే హృదయం అంధకారం కావడానికి పొగ సూచనయైనట్టు వ్యాఖ్యానకర్తలు విస్తరించి అంగీకారం తెలుపుతారు (2 కొరింథీయులకు 4:4; కొలస్సయులకు 1:13 చూడు):

> అది పాపము, దుఃఖమైయున్న మోసము మరియు భ్రమ అను పొగ, నైతిక చీకటి మరియు భ్రమ ... .[19]

> ... పొగ అపవాది యొక్క దుష్ట ప్రభావముగా గుర్తించవచ్చు, అది మనుష్యుల గ్రహింపుకు అంధత్వాన్ని కలిగిస్తుంది, ...[20]

కొలిమి నల్లటి పొగను మేఘములుగా పైకి ఎగవేస్తుండగా, ఆ అంధకారంనుండి ఏమి బయలు వెళ్లుతున్నాయో అని ఆశ్చర్యపడతాం. "ఆ పొగలోనుండి మిడతలు భూమిమీదికి వచ్చెను" (3ఎ వ.). మిడతలా? వసంత కాలపు పచ్చికబయళ మీద ఎగురుతూ ఉండే పచ్చని చిన్న కీటకాలా? పల్లెటూరి పిల్లలు చేపలు పట్టుకొనడానికి గాలాలకు ఎరగా తగిలించే ఆ పురుగులా? మా ప్రాంతీయులు అన్నట్టు అది "ఎంతటి తేలిక తనం!" ఏదియెలాగున్నా, "మిడతలు వస్తున్నాయి" అనే ప్రకటన కన్న ప్రాచీన ప్రపంచంలో ఎక్కువగా వణికించేది మరేదీ లేదు.[21]

నేను పెరిగిన స్థలంలో మిడతలు అని పిలువబడేవి మిడతలు కావు: పచ్చగా ఉండే ఆ గట్టిగా లావుగా బలిసిన జీవులను ఆస్ట్రేలియాలో "cicadas" అని అంటారు. అయితే ప్రకటన 9లోని మిడతలు చిన్నతనంలో నేను పట్టుకున్న మిడతలను పోలినవై ఉన్నాయి – నేను పట్టుకున్నవాటికి పొడవైన మీసాలుంటాయి, మామూలు మిడతలకు పొట్టి మీసాలుంటాయి.

బైబిల్లో ప్రస్తావింపబడిన మిడతలు, ఎడారిలో కొన్ని పరిస్థితుల క్రింద విస్తరించి, ఆహారాన్ని వెదకుతూ, సాగు చేయబడిన పొలాల మీదికిని, పచ్చని చెట్ల మీదికిని దండెత్తుతాయి. వంద అడుగల వెడల్పున నాలుగు మైళ్లు పొడుగున ఉండే దండుగా అవి ఏకంగా పయనిస్తాయి. అవి మేఘాల్లో గుండా వెళ్లతాయి. అవి ఎంత దట్టంగా వెళ్లతాయంటే, అవి  సూర్యుని వెలుగును కప్పుతాయి. అవి భూమిమీద వ్రాలినప్పుడు, దట్టమైన కార్పెట్టుగా కమ్ముకొని, తమ మార్గంలో ఉన్న పచ్చని సమస్తాన్ని తినివేస్తాయి. చెట్లనుండి అవి బెరడును తినివేస్తాయి, పొలంలో పంటలను, కడకు బట్టను, త్రాడును సహా తినివేస్తాయి. వాటి ఆకలి తీర్చబడనిదై ఉంటుంది. ఏ దేశం మీదికి అవి దండెత్తినా, త్వరలోనే అక్కడున్న ప్రతి పచ్చదనాన్ని తీసివేస్తాయి.[22]

ఐగుప్తు దేశం మీదికి వచ్చిన ఎనిమిదవ తెగులును మనం జ్ఞాపకం చేయబద్దాం (నిర్గమకాండము 10:15). అయినా, ప్రకటన 9కి సన్నిహితమైన సంబంధం కలిగియుండే

బైబిలు రెఫరెన్సు యోవేలు 1; 2లోని మిడతల దండు.

**మరణాపేక్ష (3బి-6, 10 వచనాలు)**

బైబిలు కాలాల్లో, ప్రకృతి సంబంధమైన మిడతలు ఎంత భీతినిగొల్పిస్తూ ఉంటాయో అంతకంటె ప్రకటన 9లోని మిడతలు ఎక్కువ భీతినిగొల్పిస్తాయి. "భూమిలో ఉండు తేళ్లకు బలమున్నట్టు వాటికి బలము ఇయ్యబడెను" (3బి వ.). "తేళ్లతోకలవంటి తోకలును కొండ్లును వాటికుండెను" అని 10ఎ వచనం వర్ణిస్తుంది.

వాటి సంఖ్య యొక్క విస్తరణను బట్టి ఆ మిడతలు భయాన్ని పుట్టిస్తాయి, అయితే ఒక్కొక్కటిగా, ఏదో గుచ్చుకున్నట్టుండేది, నా చర్మాన్ని కొన్నిసార్లు గీరినట్టుండేవి. అయితే అవి నిజముగా పాడుచేయలేనివై ఉండేవి. హానిలేని ఈ జీవులకు మారుగా, ఒక కీటకం పొడవైన తేలుకొండివంటి విషపూరితమైన తోక గల జీవులను ఊహించి చూడు! ఆలాటి మిడతకు నేను దూరంగా ఉంటాను.

విదితంగా, యివి సాధారణమైన మిడతలు కావు: "భూమిపైనున్న గడ్డికైనను ఏ మొక్కలకైనను మరి ఏ వృక్షమునకైనను హాని కలుగజేయకూడదని వాటికి ఆజ్ఞ[23] ఇయ్యబడెను" (4ఎ వ.). వృక్షజాలము మిడతలకు ప్రామాణికమైన ఆహారమైయుంది, కాని ఆకులను ప్రభువు వాటి ఆహారంనుండి తొలిగించారు. దానికి బదులు, మనుష్యులను వాటికి గురి చూపాడు. "నొసళ్లయందు దేవుని ముద్రలేని మనుష్యులకే వాటిచే హాని చేయ తలపెట్టారు" (4బి వ.).

ఏడవ అధ్యాయంలో 144,000 మంది ముద్రింపబడడం గూర్చి మనం చదివి నప్పుడు, ముద్రింపబడినవారిని కాపాడడం ముద్రయొక్క ఉద్దేశం. దేవుని ప్రజలు అనుభవించే కాపుదలకు ఉదాహరణను యిప్పటి లేఖన భాగమిస్తుంది. మిడతలు అవిధేయత యొక్క పర్యవసానాలకు ఫలితమైయున్నందున, విధేయులు వాటి పర్యవసానాలనుండి తప్పించబడ్డారు.

వెంబడి వస్తున్న వచనాలలో ముద్రింపబడనివారు "హాని" ఎంత మేరకు పొందాలో తెలుపబడింది. 5వ వచనం తొలి భాగంలో, "మరియు వారిని చంపుటకు అధికారము ఇయ్యబడలేదు గాని అయిదు నెలలవరకు బాధించుటకు వాటికి అధికారము ఇయ్యబడెను" (5ఎ వ.; 10 వ. చూడు). తరువాత మనుష్యులలో కొంత భాగం *చంపబడతారు* (9:20 చూడు); 5వ బూర కాలంలో, భక్తిహీనులు చంపబడలేదు. అయితే వారు "అయిదు నెలలవరకు" *బాధింపబడ్డారు.*

ముందటి పాఠంలో, "అయిదు" అనే అంకెలో "పరిమితియైన బలము లేక కాలము" గుప్తమైయున్నట్టు చెప్పుకొన్నాం. ఒక రకమైన మిడతల జీవిత చక్రమైయున్నట్టును, ప్రతి సంవత్సరంలోను అయిదు నెలల కాలంలో సాధారణంగా సంభవించునదైయున్నట్టు కొందరు రచయితలు సూచించారు. ఈ లేఖన భాగంలో, "అయిదు నెలలు" అనేది దేవుడు మిడతల ప్రభావాన్ని పరిమితి చేసిన వాస్తవాన్ని తిరిగి అమలుపరచియుండవచ్చు – అలా చేయనట్టయితే, క్రైస్తవేతరులలో ప్రతి ఒక్కడు నాశనమై ఉండేవాడని గుప్తం చేయబడినట్టుంది.[24]

5వ వచనం చివరి భాగంలో, "వాటివలన కలుగు బాధ, తేలు మనుష్యుని కుట్టినప్పుడుండు బాధవలె ఉండును" అనే భావనకు తిరిగి వచ్చాం. (పేజీ 45 చూడు.) ప్రాచీన ప్రపంచంలో తేలు బాధించువాటిలో ఒకటైయుంది. (ద్వితీయోపదేశకాండము 8:15; 1 రాజులు 12:11; యెహెజ్కేలు 2:6; లూకా 10:19; 11:12 చూడు.)

తేళ్లు బండల క్రిందను పగుళ్లలోను దాగి ఉంటాయి. తన దాగు చోటునుండి, తన కొండి చాచి అది కుట్టుతుంది. తన కొండిలోనుండి విషం అది పట్టుకున్నవానిలోనికి పంపుతుంది. చిన్న జీవులైతే తన విషంచేత చంపబడతాయి లేక కదల లేకుండ చేయబడతాయి. దాని కాటు మనుష్యులకు అరుదుగా మరణకరమౌతుంది,[25] కాని భయంకరమైన బాధ కలిగిస్తుంది.

బైబిలు దేశాల్లో ఉండే పెద్ద సైజు తేళ్లను నేనెప్పుడు ఎదురవ్వడం తటస్థించలేదు. అయితే ఒకసారి నేను ఓక్లహోమా తేలుకు సమీపంగా వచ్చాను. హైస్కూలు ముగించిన తోడనే, నేనొక పశువుల పెంచేవాని వద్ద పనికి కుదిరాను. అతడు అద్దెకు తీసిన యింట నేనున్నాను. ఆ యిల్లు కొంత కాలంగా ఖాళీగా ఉండింది. ప్రాకు పురుగులు అనేకాలు దానిలో చేరాయి. పాలు తీసే పనిలో సహాయపడడానికి తెల్లవారక ముందే నేను పడకమీద నుండి లేచి తేలుమీద కాలువేశాను. అవును అది కుట్టితే *బాధగా ఉంది*. కొంతవరకు తరువాత వచనంలోని సెంటిమెంటును నేను అభినందించగలను: "ఆ దినములలో మనుష్యులు మరణమును వెదకుదురు గాని అది వారికి దొరకనే దొరకదు; చావవలెనని ఆశపడుదురు గాని మరణము వారియొద్దనుండి పారిపోవును" (6 వ.).[26]

ఈ వ్యక్తులకు మరణం దొరకక పోవడానికి హేతువేమైయుంటుందో అనే విషయంలో వ్యాఖ్యానకర్తలు ఆశ్చర్యపడ్డారు, వారు ప్రాణ హత్య ఎందుకు చేసికోలేకపోయారో! అతిశయోక్తిగాను అలంకార భాషగాను చెప్పబడింది – దీన్ని అక్షరార్థంగా తీసికొనకూడదు. ఎప్పుడో ఒకప్పుడు, మరణమే శరణ్యమని తలంచేంతగా మనలో ఎక్కువ మంది తలంచి యుండవచ్చు, కాని బాధలో గుండా మనం పోవలసి వచ్చి యుంటుంది. 6వ వచనం చెప్పేది అదే. వారు తమ స్థితిలోనే నిలిచి ఉన్నంత కాలము భక్తి హీనులకు మనశ్శాంతి ఉండదు.[27]

6వ వచనంలోని ప్రాథమిక సందేశం – పాపి తప్పక తన జీవితంలో బాధ కలిగియుంటాడు – మారుమనస్సుతో దేవునివైపు తిరగడానికి తప్ప అతని బాధకు విడుదల కనుగొనలేడు. కొందరికి, మనస్సాక్షి యొక్క వేదన కూడ చేర్చబడుతుంది. దోష భరితమైన మనస్సాక్షి యొక్క బాధ ఎలా ఉంటుందో రోమా 7లో పౌలు వ్యక్తపరచాడు: "నాయందు, అనగా నా శరీరమందు మంచిది ఏదియు నివసింపదని నేనెరుగుదును" అని అన్న తరువాత, తన్నుతాను పాపపు "చెరలో" ఉన్నట్టు ప్రకటించి, చివరికి – "అయ్యో, నేనెంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్నెవడు విడిపించును?" అని విలపించాడు (రోమా 7:17–24).[28]

Owen Crouch యిలా రాశాడు, "దోషము యొక్క భారము, మనస్సాక్షి యొక్క బాధ, జ్ఞాపకం వచ్చిన అబద్ధాల వేదన, వ్యభిచారపు మోసం యొక్క రక్తం ..."[29] ఈలాటి వేదనను గూర్చి నేను ఆలోచిస్తుండగా, యేసును అప్పగించినప్పుడు,

ఇస్కారియోతు యూదా అనుభవించిన బాధను నేను జ్ఞాపకం చేసికొన్నాను. మనస్సాక్షి వేదనకున్న దుఃఖ సహితమైన ఫలితాలను నీవు చూచినట్టయితే, త్రాడుమీద వ్రేలాడుతున్న యూదా దేహము మధ్యాహ్నపు సూర్యుని వేడికి ఉబ్బిపోతుంది. (మత్తయి 27:5; అపొస్తలుల కార్యములు 1:16–18లను చూడు.)

కొందరు తమ మనస్సాక్షిని కఠినపరచుకున్నారనుకో, అయినా దేవునినుండి దూరమైన జీవితపు అనుభవాలను వారు కలిగియుంటారు. దేవుని అలక్ష్యం చేసి లోకము యివ్వగలిగిన దానినంతటిని వెదకినవారికి సొలొమోను ఉదాహరణయై ఉంటాడు. నేర్చుకోగలిగిన దానినంతటిని నేర్చుకొనడానికి సొలొమోను "తన మనస్సు నిలిపి" (1:13), "విస్తారమైన జ్ఞానాభ్యాసముచేత విస్తారమైన దుఃఖము కలుగును; అధిక విద్య సంపాదించినవానికి అధిక శోకము కలుగును" అని కనుగొన్నాడు (1:18). సుఖ సంతోషాలకు అతడు సమర్పించుకున్నప్పుడు, అతడిలా అన్నాడు: "నీచేత కలుగున దేమియనియు నేనంటిని" (2:1, 2). అతని గొప్ప సాధనల తరువాత అతడిలా రాశాడు: "ఒకడు గాలికి ప్రయాసపడినట్టుగాను అగుపడెను, సూర్యుని క్రింద లాభకరమైనదేదియు లేనట్టు నాకు కనబడెను" (2:11). బహు గొప్పగా ఐశ్వర్యాన్ని ఆర్జించినప్పుడు అతడిలాటి తీర్మానానికి వచ్చాడు, "ద్రవ్యము నపేక్షించువాడు ద్రవ్యముచేత తృప్తినొందడు, ధనసమృద్ధి నపేక్షించువాడు దానిచేత తృప్తినొందడు; ఇదియు వ్యర్థమే" (5:10).

వందలకొలది నవీన ఉదాహరణలు గుర్తొస్తున్నాయి: వారి జీవిత కాలాలను భోగ భాగ్యాలను సమకూర్చుకొనడంలో గడిపినవారు తమ సొత్తుతో ఆత్మను సంతుష్టిపరచుకోలేక పోయారు. … లోకంచేత లక్ష్య సాఫల్యం పొందినట్టు గుర్తింపబడినవారు ఓడ బ్రద్దలైనట్టియు, భ్రమ తొలిగింపబడినవారుగా అంతమొందారు. … మానవుని యొక్కయు దేవుని యొక్కయు చట్టాలకు అతీతంగా ఉన్నట్టు తమ్మును తాము భావించుకున్నవారు, "(విశ్వాస ఘాతకుల) అతిక్రమకారుల మార్గము కష్టము" అనే ప్రతిపాదనలోని చేదైన వాస్తవాన్ని నేర్చుకోవలసినవారై ఉంటారు (సామెతలు 13:15బి; KJV).

పాపమందు ఫలితాలుగా నిర్మితమైనవాటిలో ప్రేమించినవారు దూరమవ్వడం, మనస్సు శరీరము క్షీణ దశకు రావడం, జీవితం స్వాధీనం తప్పినట్టు "ఉన్నదంతా యిదేనా" అనే నిరాశాభావం కలగడం, హృదయాన్ని నింపిన దుఃఖం, ఆలోచనను అలుముకొన్న అనుమానం, విపత్తు వచ్చినప్పుడు ఆత్మను దహించే భయం, జీవితాన్ని వ్యర్థపరచిన దుఃఖాంతం – అనేవి చేర్చబడ్డాయి. నీవు ఈ జాబితాను కొనసాగించవచ్చు.

పాప జీవితాన్ని జీవించడంవలన సహజంగా కలిగే ఫలితాలివి. "ఈ జీవిత కాలంలో మన పాపములచేత శిక్షింపబడినంతగా మన పాపముల కొరకు శిక్షింపబడం."[30] "దేవుడు చేయనవసరమైనదంతా సంభవాలను వాటి మార్గంలో పోనివ్వడం (వాటితో) పాపులు తప్పనిసరిగా శిక్షింపబడతారు" అని Leon Morris అన్నాడు.[31] Bruce Metzger యిలా వ్యాఖ్యానించాడు:

> దేవుడు కరువును మరణాన్ని అనుమతించడు … దేవుని ఏలుబడిని వ్యతిరేకించుటలో ప్రజలు పట్టు వీడకుంటే, అవే తప్పనిసరిగా రావలసి ఉంటాయి. భౌతిక చట్టాలను అలక్ష్యం చేసి కొండ శిఖరం మీదనుండి ఒక అడుగు బయటపెట్టావో నాశనం

వెంట వస్తుంది. నైతిక చట్టాలను అలక్ష్యం చేయి, అంతే నిశ్చయంగా నాశనం వస్తుంది. దేవుని ఆజ్ఞను తీవ్రంగా తీసికొనని ఫలితంగా ... వర్ణింపబడిన కష్టాలు వచ్చాయి. ... దేవుడు కష్టాలను సంకల్పించలేదు, కాని మనం ఎంతవరకు స్వతంత్ర జీవులమై ఉన్నామో దేవుడు వాటిని రానిస్తాడు.[32]

**వినాశనము వర్ణించబడింది (7-10 వచనాలు)**

ఈ పాయింటువరకు, ఈలాటి బాధను కలిగించగల జీవుల వర్ణనను యోహాను యివ్వలేదు. 7నుండి 10 వచనాలవరకు అతడు యిది యిచ్చాడు. (పేజీ 46 చూడు.) ఈ భయంకరమైన చిత్రాల మొత్తం మీద ఉండే ప్రభావాన్ని పోగొట్టుకొనకుండునట్లు వివరాలను నొక్కి పలకడం మరోసారి జాగ్రత్తపడదాం. Charles Ryrie యిలా కామెంట్ చేశాడు (వ్యాఖ్యానించాడు), "బైబిలులో మరి ఏ యితర అధ్యాయం కంటెను ఈ అధ్యాయంలో 'వలె,' 'పోలి' అనే పదాలు ఉపయోగించబడ్డాయి. ఈ దర్శనంలో యోహాను చూచిన దృశ్యాన్ని వర్ణించడం ఎంత కష్టమో అవి సూచిస్తాయి."[33]

"ఆ మిడతల రూపములు యుద్ధమునకు సిద్ధపరచబడిన గుఱ్ఱములను పోలియున్నవి" అంటూ యోహాను తన వర్ణనను ఆరంభించాడు (7ఎ వ.).[34] నీ వద్ద తేటైన ఊహ ఉన్నట్టయితే, ప్రకృతి సంబంధమైన మిడతకును గుఱ్ఱానికిని కొంత పోలిక కానవస్తుంది. జర్మన్ భాషలో, మిడత – *heupferd* అని లేక "hay-horse" అని పిలువబడుతుంది. ఇటాలియన్ భాషలో, అది *cavalletta* అంటే "చిన్న గుర్రం" (little horse) అని పిలువబడింది. "రూపములు యుద్ధమునకు సిద్ధపరచబడిన గుఱ్ఱములను పోలియున్నవి" అని యోహాను ప్రత్యేకించి చెప్పాడు (7ఎ, బి వ.). ఇది ఆ మిడతల మైమరవులను సూచింపవచ్చును (9 వ.) లేదా అవి యుద్ధమాడ సిద్ధముగానున్నవని అర్థం కావచ్చు.

"బంగారమువలె మెరయు కిరీటములవంటివి వాటి తలలమీద ఉండెను" అని యోహాను వివరించాడు (7సి వ.). "కిరీటము" అని ఇక్కడ తర్జుమా చేయబడిన గ్రీకు పదం *stephanos,* అది "విజయము" అనే పదం. ఈ మిడతలు బాధించే వాటి పనిని విజయవంతముగా ముగించనున్నవి (విచారకరమైన భావన). వారు సాధించే ఏ విజయమైనా తాత్కాలికమైనది; యివి నిజంగా విజయ కిరీటాలు కావు, కాని అవి "బంగారమువలె మెరయు కిరీటములవంటివి" (NIV).

తరువాత గుణ లక్షణం బహు విశేషమైనది: "వాటి ముఖములు మనుష్య ముఖముల వంటివి" (7డి వ.). మనం 4వ అధ్యాయం చదివినప్పుడు, నాల్గు జీవులలో మూడవది "మనుష్యుని ముఖమువంటి ముఖము గలది" అని మనం గుర్తించాం (4:7), అది వివేకమును లేక సూక్ష్మ బుద్ధిని సూచింపవచ్చునని తీర్మానించుకున్నాం. ఒకవేళ యిక్కడ కూడ అదే భావన వ్యక్తపరచబడి ఉండవచ్చు, "ముందుకు సాగు గుంపు ముఖంలోనికి యోహాను నేరుగా చూచినప్పుడు, జంతు ప్రపంచం యొక్క మందమైన ముఖ వైఖరి కాక, ఎక్కువ వివేకం గల కపట బుద్ధి మరియు క్రూరత్వము గల దయ్యపు [మానవ] జీవులను గుర్తించాడు."[35] ఎలాగైనా, "స్వాభావికము కానిదియు క్రూరమైనదియునైన నరుడు మృగము కలిసిన రూపం ప్రాముఖ్యమైనట్టుగా గోచరిస్తుంది."[36] Caird యిలా రాశాడు, "దుష్టత్వము దుశ్శకునము గల అనేక రూపాలను తీసికొంటుంది ... , కాని

చివరి పరిశీలన దానికి మానవ ముఖముంది, ... ."[37]

ఈ జీవులకు "స్త్రీల వెంట్రుకలవంటి వెంట్రుకలు" ఉన్నాయి (8ఎ వ.). ఈ వెంట్రుకలు తలమీద ఉండి యుండవచ్చు; అవి శరీరమంతటిని కప్పియుండవచ్చు. ఈ వివరము మరొక అసహజ స్థితిని కలుపుతోంది.[38]

"వాటి పండ్లు సింహపు కోరలవలె ఉండెను" (8బి వ.). ఈ సందర్భంలో, కోరలు చీల్చడానికి ఉపయోగింపబడేవి కాదు;[39] ఆ భయంకరమైన జీవుల రక్త పిపాసను బొమ్మ నొక్కి చెప్పుతుంది.

"ఇనుప మైమరువులవంటి మైమరవులు వాటికుండెను" (9ఎ వ.). ఆ మిడతలు జయింపబడనివై యున్నట్టు కనబడ్డాయి. మిడతల దేహాన్ని కప్పే సహజమైన పొలుసులను అది సూచించవచ్చు లేదా యుద్ధ గుర్రాలకుండే ప్రత్యేకమైన కవచము వాటికి ఉండి యుండవచ్చు. మైమరవులను అతడు ఎక్కడ ఉంచాడో Brian యొక్క చిత్రాన్ని తిలకించు.

"వాటి రెక్కల ధ్వని యుద్ధమునకు పరుగెత్తునట్టి విస్తారమైన గుఱ్ఱపు రథముల ధ్వనివలె ఉండెను" (9బి వ.). మిడతల తెగులును అనుభవించినవారు, వాటివలన కలిగిన ధ్వనిని గొప్ప జలపాతమువలె, అరణ్యపు నిప్పువలె లేక చెట్లమీద పడే బలమైన వర్షంవలె ఉంటుందని పోల్చి చెప్పారు. యోహానుచే వినియోగింపబడిన వర్ణన మాటలు మిడతల యొక్క భయానకమైన ఉద్దేశాన్ని తెలుపుతాయి.

## నాయకుడు (9:11)

మిడతలను గూర్చి యోహాను మరి యొక కామెంట్ చేశాడు - గుప్తం చేయబడిన భయంకరమైన సందేశముంది. "వాటికి పైన రాజు" ఒకడున్నాడు (11ఎ వ.). సహజమైన (ప్రకృతి సంబంధమైన) "మిడతలకు రాజు లేడు" (సామెతలు 30:27), ప్రకటన 9లోని మిడతలకు రాజున్నాడు. ఈ విధంగా వారి దాడులు నడిపించబడతాయి, నాయకత్వం వహించబడతాయి. ఈ హేతువుచేత, అవి బాధించడం సఫలం చేయబడినట్టుగాను నాశనకరంగాను ఉంటాయి.

వారి రాజు "పాతాళపు దూత" (11బి వ.). ముందుగా ప్రస్తావించినట్టే, ఆకాశమునుండి పడిన నక్షత్రం యిదే కావచ్చు. ఈ వ్యక్తి పేరు గుర్తింపదగినదైయుంది: "హెబ్రీ భాషలో వానికి అబద్దోనని పేరు, గ్రీసు దేశపు భాషలో వాని పేరు అపొల్లుయోను" (11సి వ.). "ఆ రెండు పదాలకు దాదాపు ఒకే అర్థం, ఖచ్చితంగా చెప్పాలంటే, 'అబద్దోనంటే' - నాశనము అనియు, 'అపొల్లుయోను' అంటే 'నాశనం చేయువాడు.' "[40]

వీడు సాతాను అని అనేకులు ఊహిస్తారు, అది కావచ్చు. సాతానును సూచిస్తూ (లేక వాని జతపనివారిలో ఒకడు) "దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును" అని యేసు అన్నారు (యోహాను 10:10ఎ). ఏదియెలాగున్నా, ప్రకటన 2, 3ల్లో, సాతానని భావించినప్పుడు, యోహాను తేటగా అన్నాడు (2:9, 10, 13, 24; 3:9). గ్రంథంలో తరువాత, యోహాను సాతానుకు గురుతును ఉపయోగించి నప్పుడు, ఆ గురుతుకు తానే అర్థం చెప్పాడు (12:9, 12; 20:2, 7, 10).

వాస్తవంగా, అబద్దోను/అపొల్లుయోనును గుర్తుపట్టడానికి పలు అవకాశాలున్నాయి. ఉదాహరణకు, "అబద్దోను" "పాత నిబంధనలో షియోలు లేక హేడెస్‌కు పర్యాయ పదంగా ఆరుసార్లు తటస్థించింది – సార్వత్రికమైన స్మశాన భూమి, ప్రేతల దేశం, చీకటి, నిశ్శబ్దం, మరచిపోయిన స్థితి, జీవమును నిరీక్షణను నశింపజేయువాడు."[41] 11వ వచనంలోని "అబద్దోను" నాల్గవ రౌతును, వాని స్వదేశీయుదు: మరణము, పాతాళ లోకము (6:8).

అబద్దోను కేవలం మరియొక, మంచిగాని, చెడ్డగాని దూతయై ఉండవచ్చు, దేవునిచే పరిచర్యలోనికి పెట్టబడ్డాడు. దర్శనంలోవలెనే, ఆలోచిస్తున్న ఈ లేఖన భాగము, దేవుడు సమస్తాన్ని తన వశంలో ఉంచుకున్నట్టు నొక్కి చెప్పుతోంది.

కొందరు రచయితలు "అపొల్లుయోను," "అపొల్లో" అనే పేర్ల మధ్య ఉన్న పోలిక – గ్రీకు దేవతయైన అపొల్లోకు డొమిషియన్ నరరూపి అని చెప్పుకున్న తంత్రము గల మాటలను యోహాను మాట్లాడుతున్నట్టు వారు ఒప్పింపబడ్డారు. "ఒకవేళ యోహానుకు ఈలాటి భావన ఉన్నట్టయితే, అయిదవ బూరను గూర్చిన చివరి మాటలు వ్యతిరేకార్థము నియ్యదగినవై నరకము యొక్క నాశనం చేయు పెద్ద గుంపుకు రాజు రోమా చక్రవర్తియే!"[42]

"నాశనము" అను పేరుగల మిడతలు, వాని నాయకుడు సాధారణంగా అలక్ష్యం చేయబడిరి: "ప్రాచీన హెబ్రీయులు మిడతలను పలు విధములైన పేర్ల క్రింద సూచించారు.[43] ఈ పేర్లులో ప్రతి ఒక్కటి నాశనాన్ని సూచించింది."[44] మిడతల రాజును "నాశనమని" పిలవడంలో నరక సంబంధమైన ఈ జీవుల అంతిమ ఉద్దేశం నాశనమని నొక్కి చెప్పడం పరిశుద్ధాత్మ విధానమైయుండవచ్చు.

"అబద్దోను/అపొల్లుయోను" అనేది ఎవరైనా ఏమైయున్నా అది అప్రాముఖ్యం. ప్రాముఖ్యంగా గ్రహించవలసిందేమంటే – మారుమనస్సు పొందకుండ ఉన్న పాపమునకు *నాశనం కలుగుతుంది:* శరీరము, మనస్సు, ఆత్మ నాశనమౌతాయి. ఈ దర్శనాన్ని సంగ్రహిస్తే పాపిపై పాపం యొక్క ఫలితం ఉంటుందని దేవుని వాక్యం తెలియజేస్తుంది.

## ముగింపు

పాపము అంత ఎక్కువ హాని కలిగించేది కాదు సరిగదా, అది జీవిత నాణ్యతను నిజంగా పెంచుతుందని లోకమంటుంది. పాపం ఏమి చేస్తుందో చూచి నేర్చుకోగలిగితే, దేవుడు యింతకు ఏమంటున్నాడంటే, "పాతాళంనుండి బయలు వెడలిన కొల్లగొట్టే భయానకమైన జీవుల పటాన్ని ఆయన చిత్రించారు." దేవుని సందేశం యొక్క రుచిని నీవు పొందాలంటే, ఓ క్షణంసేపు నిన్ను నీవు ఆ దర్శనంలో ఉంచుకో. దేవుని ప్రస్తావనలను నిరాకరించిన వ్యక్తిగా నిన్ను నీవు ఊహించుకో:

పచ్చని మైదానంలో గుండా నీవు నడచిపోతున్నావు; నీ పైనున్న ఆకాశం నీలిరంగులో ఉంది – సూర్యుడు నీ వీపుకు వెచ్చదనాన్నిస్తున్నాడు. ఏ హెచ్చరికయు లేకుండగనే, నీ పాదాల దగ్గర ఆవిలించుతున్నట్టు భూమి తన నోరు తెరచింది, మురికిగానున్న నల్లటి పొగ సుడులు సుడులుగా రేగుతూ సూర్యుని కమ్మి నీవున్న లోకాన్ని చీకటిమయం

చేసింది. చెవ్వులలోని నీ కర్ణభేరి పగిలిపోయేంతగా బజ్‌మనే శబ్దం పెరుగుకొంటూ వచ్చింది. తటాలున, భయంకరమైన జీవులు గాలిలో గుండా దాటుకొంటూ నీ చుట్టూ మూగాయి.

అవి మహా పెద్ద మిడతలవలె ఉన్నాయి, అయితే భూమిమీద నీవు చూచిన మిడతలకు భిన్నంగా ఉన్నాయి. అవి తేలు కొండెలవంటివి కలిగి ఉన్నాయి, గుర్రాల్లా రూపించ బడ్డాయి, రాజుల్లా కిరీటాలు ధరించాయి. మనుష్యుల వంటి ముఖాలు కలిగి ఉన్నాయి, స్త్రీలవంటి వెంట్రుకలు, సింహాలవంటి కోరలు వాటికున్నాయి. కవచాలు ధరించినట్టును, రెక్కలు కలిగినట్టును ఉన్నాయి, చెవులు దిబ్బెళ్లుగొనేంత శబ్దంతో అవి తిరుగుతున్నాయి.[45]

ఆ ఏరియాలో ఉన్న పచ్చటి కూర మొక్కలను అవి లక్ష్యపెట్టుతున్నాయి; అవి నీకు సమీపంగా డింత తిరుగుతుండడం బహు కలత కలిగిస్తున్నాయి. మనుష్యుల వంటి ముఖాలు అపరిశుద్ధమైన సంతోషాన్ని వెలిబుచ్చుతున్నాయి. అది నీ ఛాతిమీదనుండి దూకుతున్నట్టు నీ గుండె ఫీలౌతుంది. నీవు అటు తిరిగినా యిటు తిరిగినా, వాటిచేత నీవు చుట్టబడియున్నావు. తప్పించుకునే దారే లేదు.

ఆ జీవులలో ఒకటి నీ వైపుకు వచ్చి విషపూరితమైన తన తోక కొండితో నిన్ను కుట్టింది. దాని విషము నీ నరములలో గుండా దేహమంతటికి ప్రాకింది. ఇంకొక మిడత కుట్టింది, మరింకొకటి కుట్టింది. మోకాళ్ల మీద నీవు ఒరిగిపోయావు. త్వరలోనే అవన్నీ నీ చుట్టు మూగి, వాటి కొండిలను నీ చేతుల్లోనికి, కాళ్లలోనికి, నీ పాదాలలోనికి, నీ మెడ, నీ తల, నీ ముఖానంతటిని కుట్టిపడవేశాయి. బాధించే వాటి బరువు క్రింద నీవు పడిపోయావు.

నేలమీద పడి నీవు తన్నుకుంటుంటే, నీ దేహం మండుతున్న బాధచేత దహించుకు పోతుంది. సగం జ్ఞాపకమున్న మాటలు నీ మనస్సు గుండా మినుకు మినుకుమన్నాయి: “పాపమునకు వచ్చు జీతం మరణము” (రోమా 6:23ఎ).

పాపికి పాపము ఆలాటి పని చేస్తుందని దేవుడు మనలను ఎరుగ గోరతాడు!

ఆయన దీన్ని మనం ఎరగాలని ఎందుకు కోరతాడు? కేవలం మనలను భయపెట్టాలని ఆయన కోరడు, మన పాపంనుండి మరలి తన వైపుకు తిరగాలని ఆయన వాంఛ గలవాడైయున్నాడు. యోవేలులోని దర్శనం వెంట మారుమనస్సు కొరకైన పిలుపు యివ్వబడింది:

> ఇప్పుడైనను మీరు ఉపవాసముండి కన్నీరు విడచుచు దుఃఖించుచు మనః పూర్వకముగా తిరిగి నా యొద్దకు రండి. ... మీ దేవుడైన యెహోవా కరుణా వాత్సల్యములు గలవాడును, శాంతమూర్తియు అత్యంత కృపగలవాడునైయుండి తాను చేయనుద్దేశించిన కీడును చేయక పశ్చాత్తాపపడును గనుక మీ వస్త్రములను కాక మీ హృదయములను చింపుకొని ఆయన తట్టు తిరుగుడి (యోవేలు 2:12, 13).

యోహాను దినములలో దేవునిచేత హెచ్చరింపబడినవారు ఆలకించలేదు (ప్రకటన 9:20), అయితే నీవు తిరుగుదువని నా ప్రార్థన. నీవు బాప్తిస్మం పొందవలసియుంటే లేదా నీ తొలి ప్రేమ పునరుద్ధరింపవలసియుంటే, అది నేడే జరిగించు![46]

## సూచనలు

[1]Karl Menninger, *Whatever Happened to Sin?* (New York: Hawthorn Books, 1973). [2]Jimmy Allen, *"What Is Hell Like?" and Other Sermons* (Dallas: Christian Publishing Co., 1965), 22-40. [3]Rubel Shelly, *The Lamb and His Enemies: Understanding the Book of Revelation* (Nashville: 20th Century Christian Foundation, 1983), 60. [4]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 195. [5]Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 94. [6]In days past, this was a favorite conclusion by those following the continuous-historical approach. [7]This is the present interpretation of some premillennial sensationalists. [8]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 233. [9]Frank Pack, *Revelation,* Part 1, The Living Word Series (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 77-78. [10]M. Robert Mulholland, Jr., *Revelation: Holy Living in an Unholy World,* Francis Asbury Press Commentary, gen, ed. M. Robert Mulholland, Jr. (Grand Rapids, Mich.: Francis Asbury Press, 1990), 196.

[11]Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 158. [12]Owen L. Crouch, *Expository Preaching and Teaching: Revelation* (Joplin, Mo.: College Press Publishing Co., 1985), 167. [13]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 118, 120. [14]అడుగగల మరొక ప్రశ్న ఏమంటే, ఏదైనా ఉంటే, ప్రకటన 9లోని నక్షత్రము, దూత అనేవాటికిని, 20:1లోని అగాధపు తాళపు చెవులు గల దూతకును గల సంబంధమేమి? [15]ప్రకటన 12:9 అపవాది యొక్క దూతలను గూర్చి మాట్లాడుతుంది. 2 పేతురు 2:4 పాపము చేసిన దూతలను గూర్చి ప్రస్తావించింది. 2 పేతురు 2:4లోని "పడిపోయిన దూతలు" దేవునికి వ్యతిరేకంగా సాతానుచే నడిపింపబడినవారు అని దైవప్రేరేపితము కాని పారంపర్యమంటుంది. [16]KJV "bottomless pit" అని 9:1, 2, 11లో అంది. 1, 2 వచనాల్లో NASB ఆ ప్రయోగాన్ని ఉంచుకుంది. 11 వచనంలో మాత్రం NASB "the abyss" అని అంది. [17]సెప్టూజెంట్ తర్జుమాలో హెబ్రీ పదం *tehom*ను "abyss"గా చేసింది. పాత నిబంధన మన బైబిల్లో *tehom* సాధారణంగా "deep" లేదా "depth" అని తర్జుమా చేయబడ్డాయి. [18]లూకా 8:31; రోమా 10:7ల్లో, the KJV "abyss" అనే పదాన్ని "the deep" అని తర్జుమా చేసింది. [19]William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 145. [20]Alfred Plummer, *"The Revelation of St. John the Divine," In The Pulpit Commentary,* vol. 22, *Epistles of Peter, John & Jude, The Revelation*, ed. H. D. M. Spence and Joseph S. Exell (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950), 263.

[21]పాత నిబంధన అంతటిలో, మిడతలు నాశనమునకు గురుతైయున్నాయి (ద్వితీయోపదేశకాండము 28:42; KJV; 1 రాజులు 8:37; కీర్తనలు 78:46 చూడు). [22]ఈ పేరాలో ఎక్కువ భాగం Merrill C. Tenney, *Proclaiming the New Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 46నుండి సేకరించబడింది. [23]ఆజ్ఞ ఎవరు యిచ్చారనేది లేఖనం చెప్పలేదు. అది దేవునినుండి వచ్చిందని మనం అనుకోవాలి. [24]దీనికి తోడు, మారుమనస్సు పొందడానికి నరులకు పరిమితి కాలం యివ్వబడినట్టు గుప్తమయ్యిందని కొందరు అంటారు – దేవుని ఓరిమి గడవక ముందు. [25]పెద్దవారు, పిల్లలు, జబ్బు గుండెగలవారు మినహాయింపులు. [26]ఈలాటి పాత నిబంధన ప్రయోగాల కొరకు యోబు 3:21; యిర్మీయా 8:3లను చూడు. [27]ఈ వచనం మీద ఎక్కువ అక్షరార్థమైన ధోరణిని కోరేవారు ఈ విధంగా ఆలోచిస్తారు: భౌతిక మరణంతో ఆత్మ సంబంధమైన బాధ తొలిగింపబడదు. మరణానంతరం, పాపభరితుడైన ధనవంతుడు "[పాతాళములో] బాధపడుచు కన్నులెత్తాడు" (లూకా 16:23). క్రీస్తుకు వెలుపల ఒక వ్యక్తి చనిపోయినప్పుడు, ఈ జీవితంలో అనుభవించే బాధ కంటె ఎక్కువైన బాధను అనుభవిస్తాడు. [28]మంచి చేయ ప్రయత్నించియు చేయలేని వ్యక్తికి పౌలు విలాపం చెందుతుంది. నేడు ఎక్కువ మంది పాపులు సరియైన దాన్ని చేయ ప్రయత్నించడం లేదు. అయినా, పౌలుచే వ్యక్తపరచబడిన మనస్సాక్షి యొక్క ఆవేదన సార్వత్రికమైనది. [29]Crouch,

167. [30]Allen, 33.

[31]Leon Morris, *Revelation*, rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 100. [32]Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 58. [33]Charles Caldwell Ryrie, *Revelation* (Chicago, Ill.: Moody Press, 1968), 61. [34]యోవేలు 1; 2లోని మిడతలతో ప్రకటన 9లోని మిడతలను పోల్చి చూడు. కొన్ని విషయాలు ఒకే విధంగాను మరికొన్ని వ్యత్యాసంగాను కన్పిస్తాయి. రెండింటిలో ఒకే విధంగా ఉన్నది–గుర్రములతో పోల్చడం (యోవేలు 2:4). యోవేలు ప్రవచనంలోని వ్యత్యాసమైన పాయింటు మిడతలు మేఘమైయుండగా (యోవేలు 2:2), ప్రకటన 9లోని మిడతలు మేఘంలోనుండి వచ్చాయి. [35]Mounce, 196. [36]Ibid. [37]Caird, 120. [38]మిడతలకు స్రీల వెండ్రుకల వంటి వెండ్రుకలుండడంలో ఇంద్రియ సంబంధమైన భావాన్ని చూస్తారు. నాకైతే పొడవైన వెండ్రుకలలో అపరిమితమైన చిత్రంలా కన్పిస్తుంది. అలాటి చిత్రంలో నన్ను ఆకర్షించేది ఏమీ ఉండదు! "పాపంలో అందహీనంగా ఉంటుంది." [39]ఆ జీవి యొక్క ఆయుధం సింహపు కోరలవంటి కోరలు కాదు, తేలుకొండి వంటి తోక. [40]T. F. Glasson, *The Revelation of John*, The Cambridge Bible Commentary on the New English Bible Series (Cambridge: Cambridge University Press, 1965), 60.


[41]Caird, 120. [42]G. R. Beasley-Murray, *The Book of Revelation*, The New Century Bible Commentary Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1974), 162-63. అపొల్లో మతాచార పద్ధతిలో ఇతర కీటకములతో పాటు మిడతలను సింబల్‌గా ఉపయోగిస్తారు. [43]ఉదాహరణకు, యోవేలు 1:4 చూడు. [44]*The World Book Encyclopedia*, 1962 ed., s.v. "Grasshoppers," by Carl D. Duncan. [45]This paragraph was adapted from Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation*, The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Intervarsity Press, 1975), 97. [46]నీవు దీన్ని ప్రసంగంగా వాడితే, బాప్తిస్మం యొక్క ప్రాముఖ్యతను వివరించు (అపొ. 2:38) లేదా పునరుద్ధింపబడడానికి (గలతీయులకు 6:1; యాకోబు 5:16).

---


## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. పాపమనగానేమి? మతపరమైన పరిధిలో, "పాపమనే" మాట అధికంగా ఉపయోగపడుతుందా? అది అలా అని నీవు ఎందుకు అనుకుంటావు?
2. "బహిరంగంగాను, అంతరంగీకంగాను, నిత్యత్వంగాను" పాపం మనలను ఎలా బాధిస్తుంది?
3. యోవేలు 2లోని మిడతలను ప్రకటన 9లోని మిడతలను పోల్చుము. అవి ఏ విషయంలో ఒకే రకంగా ఉన్నాయి? వారు ఏ విషయంలో వ్యత్యాసంగా ఉన్నారు?
4. మిడతలు కోబ్రా హెలికాప్టర్స్ అనే భావనను రచయిత ఎందుకు ఈ పాఠంలో నిరాకరిస్తున్నాడు?
5. "పాపము యొక్క బాధించే స్వభావాన్ని" ఈ పాఠం మాట్లాడుతూ, "పాపము స్వనాశనంతో కట్టబడిందని చెప్తుతున్నాడు." నీవు ఏకీభవిస్తావా? ఏకీభవించవా?
6. ఆకాశమునుండి పడిన నక్షత్రం ఏవరికి లేదా దేనికి ప్రాతినిధ్యం వహిస్తుంది?
7. "అగాధమనగా" నేమి? అది అగ్ని గంధకములతో మండు గుండమా (అంటే, నరకమా)?


8. పొగయు (అది కలిగించిన చీకటియు) దేనికి ప్రాతినిధ్యం వహిస్తుంది?
9. "మిడతలు వస్తున్నాయి!" అనే హెచ్చరిక ప్రాచీన ప్రపంచంలోని జనులకు ఎందుకు భయం కలిగిస్తుంది? మిడతల తెగులు నేటికిని సంభవించనగునా?
10. ప్రకటనలోని మిడతలు సాధారణమును, ప్రకృతి సిద్ధమును, అక్షరార్థమునై యున్నాయా? నీవు దానిని ఎందుకు చెప్పుతున్నావు?
11. ముద్రింపబడినవారు మిడతలచేత ఎందుకు హాని చేయబడలేదు. (ముద్రింపబడినవారెవరో వివరించడానికి సిద్ధపడు).
12. "అయిదు నెలలు" అనే ప్రయోగంలో సాధ్యమైన ప్రాముఖ్యత ఏమి?
13. నీవు తేలును ఎప్పుడైనా చూచావా? ఎప్పుడైనా తేలు నిన్ను కుట్టిందా? దాన్ని గూర్చి చెప్పు?
14. బాధింపబడినవారు మరణాన్ని కనుగొనలేకపోయారని లేఖనం ఎందుకు చెప్పినట్టు?
15. పాపభరితమైన జీవిత విధానంలో కట్టబడియున్న కొన్ని పర్యవసానములేవి?
16. మిడతలకు యోహాను యిచ్చిన వర్ణన – ప్రతి వివరంలోని సాధ్యమైన ప్రాధాన్యతను తెలుపుము.
17. "అబద్దోను" మరియు "అపొల్లుయోను" పేర్లకు అర్థమేమి? వ్యక్తి మీద పాప ప్రభావాన్ని యిది ఎలా సంగ్రహం చేస్తుంది?
18. వివరాలు చదివిన తరువాత, ఈ దర్శనం మొత్తం మీద ఎలాటి ప్రభావాన్ని విడిచిపెట్టుతుంది? మిడతల మొత్తం మీద నీ ఉద్దేశం ఏమి? వాటిచే దాడి చేయబడడానికి నీవు యిష్టపడతావా? ఆలాటి బాధను మనం ఎలా తప్పించుకోగలం?



అగాధమునుండి మిడతలు (9:1–11)



తేలు బాధ (9:5)



దర్శనంలోని ఒక మిడత (9:7–10)